# వీలునామా

జయప్రకాశ్ వన్నోజ్

చప్పట్లు...

చప్పట్లే చప్పట్లు....

నిరంతరాయంగా...

అది మన రాష్ట్రరాజధాని నడిబొడ్డు.

నిత్యం ఎంతో కోలాహలంగా వుంటుందా ప్రదేశం.

ఆ ప్రదేశంలోనే ఉన్న సభాభవనంలో నుంచే ఈ చప్పట్లు.

తెలుగు సాహిత్యంలో రచయితగా హిమాలయమంత ఎత్తుకు ఎదిగినవారు, ధర్మారావు గారు. ఆయనకు 75 సంవత్సరాలు నిండిన సందర్భంగా, వారి అభిమానసంఘం, వారి రచనలు ప్రచురించే ఒక ప్రచురణ సంస్థ కలసి, ఏర్పాటు చేసిన సన్మాన సభఅది.

సభలో మాట్లాడేవారంతా పేరున్న పెద్ద రచయితలే. అందరూ ఆయన నిర్విరామంగా తెలుగు సాహిత్యానికి చేసిన కృషిని పొగుడుతున్నారు.

తమ అభిమానరచయితను పొగిడే కొద్దీ అభిమానుల్లో ఉత్సాహం రకలు వేస్తోంది. ఒక్కోసారి చప్పట్లు ఆపకుండా అలాగే కొడుతున్నారు, వక్త ఆపమని చెప్పే వరకు.

సన్మానసభకు ముఖ్యమంత్రి ముఖ్యఅతిథిగా వచ్చారు.

ఆయన మాట్లాడుతూ "ధర్మారావుగారు రాసే ప్రతి అక్షరం ఎంతో విలువైనది. అది ఎంతో మందికి ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని ఇస్తుంది. తెలుగు ప్రజలకు, భాషాసాహిత్యాలకు ఆయన ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చారు..." అని అనర్గళంగా ఉపన్యసించారు.

ప్రచురణసంస్థలో పని చేసే ఉద్యోగి నారాయణ. మొదటినుంచి ఈ సమావేశాన్ని ఆసక్తిగా గమనిస్తున్నాడు. ధర్మారావుగారికి కలిగిన గొప్ప స్థితి తనకు కలిగినట్లే ఊహించుకుని పులకించిపోతున్నాడు. దాంతో మరింత ఉత్సాహంగా చకచక పనులన్నీ చేస్తున్నాడు.

సభ ముగిసిన తర్వాత నారాయణ, ధర్మారావుగారి జ్ఞాపిక, శాలువ, పూలదండ ఆయన కారులో పెట్టి, ఆయన బయలుదేరే వరకు అక్కడే వుండి, తరువాత ఇంటికి వచ్చాడు.

నారాయణ తన స్నేహితుడు బాలుతో సమావేశం గురించి చెబుతున్నాడు. ఇద్దరికీ సాహిత్యం అంటే ప్రాణం.

"బాలూ! నీవు సభకు రమ్మంటే రాలేదు గానీ ఎంత బాగా జరిగిందనుకున్నావు? అసలు ధర్మారావుగారు రచయిత అని తెలుసు కానీ ఇంత పెద్ద రచయిత అని ఇవాళే తెలిసింది."

"ఆయన గురించి నీకు తెలియదా నారీ? నేను వాళ్ళ ఇంటికి కూడా వెళ్ళాను. ఆయన పుస్తకాల గది ఎంత పెద్దగా వుందనుకున్నావ్? అయ్య బాబోయ్! కళ్ళు తిరిగిపోయాయిరా ఆ లైబ్రరీ గది చూడగానే. ఎన్ని వేల పుస్తకాలుంటాయో అసలు లెక్కే లేదు."

"అమ్మో.... అన్ని పుస్తకాలున్నాయా? అవన్నీ చదివాడంటావా?"


"చదవకపోవడ మెంటిరా! ఆయన ఎప్పుడూ చదువుతూనే వుంటారు. ఏ పుస్తకాన్నయినా గంట - రెండు గంటల్లో చదివేస్తారట. చాలా వరకు రచయిత లందరూ ఇలాగే చదివేస్తారు."

0 0 0

కొద్ది రోజుల తర్వాత ప్రచురణ సంస్థకి ధర్మారావుగారు వచ్చారు. ఆయనను చూసి నారాయణ ఎంతో ఉత్సాహంతో నమస్కారం చేసి " మీటింగ్ బాగా జరిగింది సార్!" అని పొగుడుతున్నట్టుగా అన్నాడు.

ధర్మారావుగారు తలవూపుకుంటూ నవ్వి మేనేజర్ గదిలోకి వెళ్ళారు నారాయణను మెచ్చుకోలుగా చూస్తూ.

నారాయణకు పుస్తకాలంటే ప్రాణం. రోజూ సమయం చిక్కినప్పుడల్లా ఏదో పుస్తకం చదువుతూనే వుంటాడు. గతంలో బాలు ద్వారా ధర్మారావుగారి లైబ్రరీ గురించి విన్న నారాయణ, ఎలాగైనా ఓ సారి ఆ లైబ్రరీని చూడాలనుకున్నాడు. ఆ లైబ్రరీని చూసే అవకాశం ఇప్పుడు వచ్చిందతనికి.



ధర్మారావుగారి వెంట వెళ్ళి ఆయన ఇచ్చే పుస్తకం తెమ్మని మేనేజర్ చెప్పాడు.

ఈ మాట విన్న వెంటనే ఎగిరి గంతేసేటంతటి పని చేశాడు నారాయణ.

ధర్మారావుగారితోపాటు వాళ్ళింటికి బయలుదేరాడు.

దారిలో.... "సార్, మీ పుస్తకాలు అన్నీ చదివాను" అన్నాడు.

"ఊహు.." అంటూ నవ్వి ఊరుకున్నాడు ధర్మారావుగారు.

"సార్, నేను కొన్ని కథలు రాశాను. రాశాక చదివితే నాకే మంచిగా అనిపించలేదు" అన్నాడు నారాయణ.

"చూడు బాబూ నీవు పుస్తకాలు

బాగానే చదువుతున్నట్లున్నావు...."

అవునన్నట్లుగా చూశాడు నారాయణ.

" అయినా ఇంకా చదవాలి. ఎందుకంటే, చదివే ప్రతివాడు రాయనవసరం లేదు. కానీ రాసే ప్రతివాడు తప్పక చదవాలి. అప్పుడే మంచి రచనలు చేయగల్గుతాడు" అని హితోపదేశం చేసినట్లుగా చెప్పాడు ధర్మారావుగారు.

మాటల్లోనే ధర్మారావుగారి ఇల్లు వచ్చింది.

అప్పుడే ఇల్లు వచ్చినందుకు నారాయణ మనస్సులోనే నొచ్చుకున్నాడు.

ధర్మారావుగారితో పాటు వారి గదిలోకి వెళ్లాడు.

నారాయణ ఆ గదిని చూసి నివ్వెరపోయాడు.

ఆ గది నిండా పుస్తకాలే. విజ్ఞానాన్ని తెచ్చి ఆ గదిలో అమర్చినట్లుగా వుంది.

నారాయణ ఆసక్తిగా ఆ పుస్తకాలనే గమనిస్తున్నాడు. ప్రపంచగతినే మార్చిన రచయితల పుస్తకాలు- ప్రపంచ సాహిత్యం, భారతీయసాహిత్యం, తెలుగు సాహిత్యం.... వివిధ భాషలలో క్రమపద్ధతిలో అమర్చబడి వున్నాయి.

"నారాయణా!" ధర్మారావుగారి పిలుపు.

ఉలిక్కిపడినట్లుగా ఈ లోకంలోకి వచ్చాడు నారాయణ.

ధర్మారావుగారు తన చేతిలో వున్న పుస్తకాన్ని నారాయణ కిచ్చాడు తీసుకొని వెళ్లమన్నట్లుగా.

"పుస్తకం అప్పుడే దొరికిందా" అని మనసులో గొణుక్కుంటూ, "వస్తాను సార్" అని బలవంతంగా బయటకు నడిచాడు.

తన మనసును అక్కడే వదిలి తను మాత్రం వెళుతున్నాడు.

గేటు బయటకు వచ్చిన తర్వాత ఒకసారి వెనక్కు తిరిగి చూశాడు. ఇందాక కార్లో వచ్చినప్పుడు మాటల్లోపడి చూళ్లేదు కానీ ఇల్లు ఇంద్ర భవనంలా వుంది.

ధర్మారావుగారు మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చారు. ఆయన తన రచనల ద్వారానే పేరుప్రఖ్యాతులు, డబ్బు సంపాదించారు అని ఎవరో చెప్పగా విన్నాడు నారాయణ.

అడుగులు భారంగా కదులుతున్నాయి. లైబ్రరీని మరొకసారి చూడాలనే కోరికను బలవంతంగా అణచుకుని ఆఫీసు వైపు వెళ్లే బస్సెక్కాడు నారాయణ.

0 0 0

ఓ రోజు అందరూ పనిలో మునిగివున్నప్పుడు మేనేజర్ గదిలో "ట్రింగ్...ట్రింగ్...ట్రింగ్..." మంటూ ఏదో అపశకునంలా ఫోన్ మోగుతోంది.

మేనేజర్ విసుగ్గా ఫోన్ ఎత్తాడు.

గ్లాస్ విండో లోంచి అంతా బయటకు కనిపిస్తూనేవుంది.

కొద్ది క్షణాల్లోనే ... మేనేజర్ ముఖంలో భావాలు మారిపోయాయి.


మేనేజర్ బయటకు వచ్చి "ధర్మారావుగారు మరణించారట" అని వాళ్ళ సిబ్బందితో చెప్పాడు.

వెంటనే మేనేజర్, తనతోపాటు నారాయణను తీసుకుని ధర్మారావుగారింటికి బయలుదేరాడు.

అప్పటికే చాలామంది వచ్చారు. వారి ముఖాల్లో ఆప్తుని కోల్పోయిన ఆవేదన. మీడియావారు ఆయన గురించి అందరి దగ్గరా వివరాలు సేకరిస్తున్నారు.

దాదాపు అందరిదీ ఒకే మాట. అది "ధర్మారావుగారి మరణం తెలుగు సాహిత్యానికి తీరని లోటు" అని.

ముఖ్యమంత్రి, గవర్నర్ మొదలైనవాళ్ళు వచ్చి శ్రద్ధాంజలి ఘటించి వెళ్లారు.



తమ అభిమాన రచయితను కడసారి చూసి వీడ్కోలు పలకడానికి వేలమంది అభిమానులు వచ్చారు.

నారాయణ, దహనసంస్కారాలు జరిగేవరకూ అక్కడే ఉన్నాడు.

ధర్మారావుగారికి ముగ్గురు సంతానం. ఇద్దరు కొడుకులు. ఒక కూతురు. ఒక కొడుకు, కూతురు విదేశాల్లో వుంటారు. అందరూ బాగా ఉన్న స్థితిలోనే ఉన్నారు.

అభిమానులు కుటుంబసభ్యులతో ఆయన జ్ఞాపకార్థం ఒక ట్రస్టును ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దానికి ప్రభుత్వం కూడా వెంటనే స్పందించి ట్రస్టుకోసం స్థలం కూడా కేటాయించింది.

రెండు - మూడు నెలల్లోనే ధర్మారావుగారి జ్ఞాపకార్థం ఏర్పాటు చేయాలనుకున్న ట్రస్టు విషయం మరుగున పడిపోయింది.

ధర్మారావుగారి మరణసమయంలో ఎంతో ఉత్సాహం చూపినవారు కూడా ఆ తర్వాత ఎందుకనో అంత ఉత్సాహం చూపలేదు.

కొన్ని రోజుల తర్వాత ఓ రోజు ధర్మారావుగారి అబ్బాయి, ప్రచురణ సంస్థకు ఫోన్ చేసి "సార్! మీరు మా నాన్నగారికి మంచి స్నేహితులు. వారి పుస్తకాలన్ని తీసుకువెళ్ళి ఏదైనా లైబ్రరీకి ఇవ్వండి" అని చెప్పాడు.

నారాయణతోపాటు మరొక ఇద్దరు ధర్మారావుగారి పుస్తకాలను తీసుకురావడానికి వాళ్ళింటికి వెళ్ళారు.

అప్పటివరకు పుస్తకాలతో కళకళలాడిన ఆ గది, పుస్తకాలు తీసివేయడంతో కళావిహీనంగా మారింది. శ్మశానాన్ని తలపిస్తూంది.

నారాయణకు అక్కడ ఒక్క క్షణంకూడా ఉండబుద్ధికాలేదు.

సరస్వతి దేవిని ఇంటినుండి బలవంతంగా బయటికి గెంటినట్లనిపించింది. తొందర తొందరగా పుస్తకాలు తీసుకుని బయటపడినాడు.

ఆ పుస్తకాలన్నీ ఆఫీసుకి తెచ్చి ఒక దగ్గర గుట్టలు గుట్టలుగా పేర్చారు.

మేనేజర్ ఒక రోజు తీరిక చేసుకుని ఆ పుస్తకా లన్నింటినీ చూసి ఆఫీసుకి కావలసినవి పక్కన పెట్టాడు. మేనేజర్‌తో సన్నిహితంగా వుండే మరి కొంత మంది తమకు పనికివచ్చే పుస్తకాలను తీసుకున్నారు. మిగిలినవి ఓ లైబ్రరీకి పంపించారు.

ఎందుకో గానీ ఈ పద్ధతి నారాయణకు నచ్చలేదు.

ఓ వారం రోజుల తర్వాత ధర్మారావుగారి అబ్బాయి ఆఫీసుకు వచ్చాడు.

మేనేజర్‌తో "సార్! మా నాన్న గారు రాసిన పుస్తకాలు కూడా ఒక్కటి కూడా మిగల్చకుండా అన్నీ తెచ్చారు మీ వాళ్ళు. ఆయన రాసిన పుస్తకాలు ఒక్కో కాపీ ఇస్తే గుర్తుగా పెట్టుకుంటాం. మా నాన్నగారి పుస్తకాల పేర్లే గుర్తుకు రావడం లేదు" అని ఏదో గొప్పగా అనుకుంటున్నట్టుగా అన్నాడు.

నారాయణకు ఎందుకో చాలా బాధనిపించింది.

ధర్మారావుగారు మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చినవారు. తాను రాసి, ప్రచురించి అమ్మిన పుస్తకాల ద్వారా వచ్చిన ఆదాయంతో వీళ్ళందర్నీ పెద్ద పెద్ద చదువులు చదివించారు. ప్రయోజకుల్ని చేశారు. ఆస్తులు సంపాదించారు. పదవులు సంపాదించారు.

కానీ... వారు రాసిన పుస్తకాల పేర్లు కూడా

# జీవితానుభూతుల్ని అక్షర మయం చేసిన 'ఒక వీడ్కోలు'

భాష ఏ ఒక్కరి సొత్తూ కాదు... భావం ఏ ఒక్కరి గుండె స్పందనా కాదు.. అన్నిట్టు భాషను, భావాన్ని రెంటిని ఒకే పూరెక్కల్లా చేర్చి అందమయిన అక్షరవమాల అల్లిన కవి. ఈ మనోహర్ దూడం. వీరి రచనలో, వ్యక్తీకరించే విధానంలో ప్రత్యేకత ఉంది. ప్రతి కవితలో ఆవేదన ఉంది. వైవిధ్యం ఉంది.


"కాలే ఎండల్ని /రాలే మనుసుల్ని/గాలి నిండిన జేబుల్ని సూసి/ఎకసెక్కాలాడుతూ/దుకాన్ల యాల్లాడే/ "వాటర్ పాకెట్లు/ఐనా నోట్లో నీల్లూరుత లెవ్".. వాక్యాలల్లో ఇదివరకు ఎందరో నీటి గురించి తమ తమ భావాల్ని వ్యక్తీకరించినా, ఈ వ్యక్తీకరణలో నూతనత్వం కనబడుతుంది.

ఇలాగే మరో చోట.. రంగుల వ (క) ల అనే కవితలో..

"మేధస్సు/నిపుణత/టెక్నాలజీ/తెర వెనుక కూడబలుక్కుంటాయి." "ఒక్కొక్కరూ/సామూహికంగా వలలో చిక్కిన ఒక్కో ఒంటరి పిచ్చుకలు" "ఏదేమైనా/చూపేవాడు/అడంగులైనే వుంటాడెప్పుడూ/చేసేవాడు/అడుక్కు జారిపోతూనే వుంటాడు/ఎప్పటికప్పుడు" లాంటి కవిత్వంలో కవితాత్మికత, వాస్తవికత కనబడుతాయి. జీవితం పట్ల అవగాహన గోచరిస్తుంది.

బంధులు, అనుబంధాలు.. అనే పదాలు కొన్ని మనకు మనమే దూరం చేసుకుంటే. చాలా వరకు వాటికవే మనల్ని విడిచి వెళుతుంటాయి. ఒక్క వీడ్కోలుతో వారిని సాగనంపినా మళ్లీ వస్తే బావుండునే కొన్ని బంధాలైతే... వాడి గురించి తలవ లేని బంధాలు కొన్ని... అలాంటి భావాల్ని ఎంతో సున్నితంగా చక్కని ధోరణిలో "నాలుగు రోజులు కలిసి బతకడానికి/మిగిలిన రోజులు/చావకుండా బతికుండడానికి/ఏళ్ళకేళ్లు ఎడబాయాల్సి రావడం/ అసలైన దౌర్భాగ్యం" "జీవితం" ఎప్పుడూ తడవదు.. ఒంటరితనంలా.. పాడిపాడిగానే ఉంటుంది/మళ్లీ "వసంతం కోసం ఎదురుచూస్తూ!-అంటూ చక్కగా తాత్విక ధోరణిని కనపరుస్తారు కవి.

ప్రతులకు :
12–8–26,
ప్రగతినగర్,
సిరిసిల్ల –505 301,
కరీంనగర్ డిస్ట్రిక్ట్,
సెల్: 94405 44479.




కవిత్వంలో ఆవేశం వుంటే కవితార్థం, కవితాత్మకత ఒక్కోసారి కుంటుబడుతుంది. ఆ ధోరణి.. ఉగాది ప్రశ్నలు శేషప్రశ్నలు కవితలో "సీరియల్లా? చర్చలా../సర్వేసులా? ముతాలవా?/నాయకుడా .. అభిమానా?.. అనే ప్రశ్నలు అడిగే తీరులో... ఆవేదన కంటే ఆవేశం కనబడుతుంది.

సాహితీప్రక్రియలెన్నైనా. గుండెల్లో కలిగే అనుభూతుల సమాహారమే ఈ మనోహారం.. అన్నట్లుగా ఈ పుస్తకంలో అక్కడక్కడా మినీ కవితలు చురుక్కుమనిపిస్తాయి. "అమ్మ మనసు/ గుమ్మం లో వేళ్లాడుతూ/బిడ్డింకా రాలా!.. పొలమూరింది/దూరభారమైతేనేం/జ్ఞప్తిలో అమ్మ" లాంటివి మచ్చుతునకలు. ఇలాంటి పలకరింపులు మనోహర్ సాహిత్యంలో ఎన్నో కనిపిస్తాయి. ఆసాంతం చదివించగలిగే ఈ సంపుటి, పాఠకులకు మరింత చేరువకాగలదు. మరిన్ని కవితలతో మళ్లీ ఈ కవి మనసుల్ని పలకరించాలి.

—శైలజామిత్ర

---

వారికి గుర్తు లేదంటే....అబ్బ ఎంత దుస్థితి ఇది - వెటకారంగా, బాధగా నవ్వుకున్నాడు. ఇవన్నీ ఆలోచించుకుంటూనే పుస్తకాలు తెచ్చి ఆయనకిచ్చాడు.

నారాయణ పని చేస్తున్నాడు కానీ ధర్మారావుగారి గురించే ఆలోచిస్తున్నాడు.

సాహిత్యవేత్తలందరూ ఇంతే. తమ చిన్నతనం నుంచి కనిపించిన పుస్తకాన్నల్లా కొని పెద్ద లైబ్రరీని తయారు చేస్తారు. ఎక్కడన్నా మంచి పుస్తకం వుందంటే దాన్ని ఎలాగైనా సంపాదించి తమ లైబ్రరీలో వుంచుతారు.

ఈ పుస్తకాలు చదవడం ద్వారా అపారమైన జ్ఞానాన్ని గడిస్తారు. తమ రచనల ద్వారా సమాజ స్థితిగతులనే మారుస్తారు. పేరు ప్రఖ్యాతులు, ఆస్తిపాస్తులు సంపాదిస్తారు. ఆ రచనల ద్వారా సంపాదించిన ఆస్తులకు వీలునామా రాస్తారు. అవి ఎవరికి చెందాలో రాస్తారు. ఎవరికి ఇస్తే వాటిని మరింత అభివృద్ధి చేస్తారో ఆలోచించి మరీ ఇస్తారు.

అయితే... ఇన్ని సంపాదించడానికి ఆధారమైన తమ పుస్తక భాండాగారాన్ని గాలికి వదిలేస్తారు. దాంతో ఆ పుస్తకాలన్నీ వారి లైబ్రరీలో మాయమై ఫుట్ పాత్ పై ప్రత్యక్షమవుతాయి రెండవ అమ్మకం కోసం.

తమ తరువాత వారసుడినో లేక మంచి లైబ్రరీనో ఎంచుకోవాలనే ఆలోచనే వారికుండదు.

రచయితలకు అనుచరగణం చాలా మందే వుంటారు. వారే లోకంగా జీవించే అభిమానులు ఉంటారు.

ఒకవేళ వీరు అధ్యాపకులైతే అనుచంగణం గురించి చెప్పనవసరం లేదు.

ఇందులో మంచివారిని ఎంచుకుని తమ సాహితీసంపదను వారికీయవచ్చు. కానీ దాని గురించి ఎవరూ ఆలోచించరు. అసలు అలాంటి ఆలోచనే వారికి కలుగదనుకుంటాను- అని నారాయణ ఏదేదో ఆలోచిస్తూనే వున్నాడు.

ఆ రోజు అన్యమనస్కంగానే ఇంటికి వచ్చాడు నారాయణ.

ఏదో భోజనం చేశాననిపించుకుని పడుకోవడానికి మేడ పైకి ఎక్కాడు.

ఎండ కాలం...పిండి లాంటి వెన్నెల... చల్లనిగాలి... హాయిగా అనిపించిందేమో తొందరగా నిద్రలోకి జారుకున్నాడు.

తెల్లవారు జామున మెలకువ వచ్చింది.

చలిగాలి వీస్తోంది.

దుప్పటి నిండా కప్పుకున్నాడు.

.... మళ్ళీ అదే ఆలోచన.

"నేను గనక భవిష్యత్తులో రచయితనైతే నేను సంపాదించిన ఆస్తిపాస్తులకు వారసుడిని నిర్ణయించుకున్నట్లే నా సాహిత్యసంపదకు కూడా వారసుడిని నిర్ణయించుకుంటాను. అదీ నేను బ్రతికుండగానే.

లేకుంటే.. అంత బతుకు బతికిన ధర్మారావుగారు ఎంత తొందరగా మరుగున పడిపోయారు.

ఆయన పుస్తకాల గురించి ఆయన పిల్లలకే తెలియదు. ఆయన ఎంతో కష్టపడి సేకరించిన విలువైన పుస్తకాలన్నీ చెట్టుకొకటి పుట్టకొకటి అయిపోయాయి.

నాది అలా కానివ్వను....!

దృఢసంకల్పం.

నేను నా సాహిత్యసంపదకు వారసుణ్ణి నిర్ణయించుకుని, అందరికీ మార్గదర్శకుణ్ణి అవుతాను" అనుకుంటూ దుప్పటి లోంచి మెల్లగా తల బయటికి తీశాడు.

అప్పుడే పొడుస్తున్న సూర్యుడు ఎర్రగా, అందంగా, మార్పుకు చిహ్నంలా కనిపించాడు.

నారాయణ ఉత్సాహంతో పరుపు మీదినుంచి లేసి ఒక సంస్కర్తలా కిందికి నడిచాడు, ఆ ఉదయిస్తున్న సూర్యుణ్ణి చూస్తూ.